# ఆకటివేళల అలుపైనవేళలను

అన్నమాచార్య

ఆకటివేళల అలుపైనవేళలను ।
తేకువ హరినామమే దిక్కుమరి లేదు ॥

కొరమాలియున్నవేళ కులముచెడినవేళ
చెరపడి యొరులచే జిక్కినవేళ ।
వొరపైన హరినామ మొక్కటే గతిగాక
మరచి తప్పినసైన మరిలేదు తెరగు ॥

ఆపదవచ్చిన వేళ యూరడిబడినవేళ
పాపపు వేళల భయపడిన వేళ ।
వోపినంత హరినామ మొక్కటే గతిగాక
మాపుదాక బొరలిన మరిలేదు తెరగు ॥

సంకెళ బెట్టిన వేళ చంపబిలిచిన వేళ ।
అంకిలిగా నప్పుల వారాగిన వేళ ।
వేంకటేశు నామమే విడిపించు గతిగాక ।
మంకుబుద్ధి పొరలిన మరిలేదు తెరగు ॥